క్లుప్తంగా

రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రోత్సహించాలి



జక్రాన్‌పల్లి: రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వం సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలని జేఎంకేపీఎం డైరెక్టర్ పాట్కురి తిరుపతి రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో వరాహముఖి ఫార్మర్స్ ప్రొడ్యుసర్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడారు. రెండు రోజులుగా నిర్వహించిన వర్క్‌షాప్‌లో పలు విషయాలపై అవగాహన పెంచుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి జానయ్య, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



డిచ్‌పల్లి: మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థినులు సాత్విక, సావిత్రి జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నళిని శుక్రవారం పేర్కొన్నారు. ఈ నెల 5 నుంచి 9వరకు మహారాష్ట్రలో నిర్వహించే జాతీయస్థాయి అండర్–17 స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. అనంతరం విద్యార్థినులను ప్రిన్సిపాల్ నళిని, పీడీ జ్యోత్స్న, జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నాగమణి, పీఈటీ శ్రీలత, కోచ్ మౌనిక, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

అర్చరీ క్రీడాకారుడికి సన్మానం



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామానికి చెందిన అర్చరీ క్రీడాకారుడు బాకారం రాహుల్‌ను గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. రాహుల్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి అర్చరీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి గ్రామం పేరును ఇనుమడింపచేసినందుకు రాహుల్‌ను సన్మానించి అభినందించారు. రాహుల్ తండ్రి రవిని కూడా సన్మానించారు. సంతోష్, గోపాల్, రాజేశ్వర్, శ్రీనివాస్, లింబాద్రి, రాజేందర్, సాయిలు, రాజేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ జిల్లా అధ్యక్షుడికి..



సుభాష్‌నగర్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ అజ్జ శ్రీనివాస్‌ను విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని వీహెచ్‌పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దాత్రిక రమేశ్, నాంపల్లి శేఖర్, రాంప్రసాద్ చటర్జీ, బాసోల్ల నికేశ్, అఖిల్, నర్సింగ్, సాయి, అజయ్, శివ, హర్షవర్ధన్, సతీశ్, సాయి, హరీశ్, సచిన్, నితిన్, మనీశ్, రితిక్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



మోపాల్: మండలంలోని అమ్రాబాద్ జీపీ పరిధిలోని ముగ్గురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, దేవిసింగ్ శుక్రవారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన ఆరుగురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బ్రాహ్మణ్‌పల్లి సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఉత్కం శ్రీనివాస్‌గౌడ్, తాజొద్దీన్, కుడాల వినోద్, సాయిరెడ్డి, గంగారాం, కైలాస్, రాజేశ్ ఖన్నా, సంకెపల్లి వంశీ, రాజేశ్‌గౌడ్, కొప్పు సుధాకర్, నారాయణ పాల్గొన్నారు.

అర్గుల్ వీడీసీకి ఎంపీ నిధులు మంజూరు

జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ గ్రామ కమిటీ హాల్ నిర్మాణ పనులకు ఎంపీ ధర్మపురి అర్వింద్ రూ. 4.95లక్షలు మంజూరు చేశారు. దీంతో నిధులకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీని బీజేపీ నాయకులు గ్రామ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో బొజ్జ సంజీవ్, సుధాకర్, అల్లూరి నర్సారెడ్డి, అవినాశ్, శేఖర్, జైపాల్, నరేందర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



కోటగల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మేయర్ నీతూకిరణ్



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి



నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



తెయూలో ప్రిన్సిపాల్ ఆరతి

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

జిల్లాలో సావిత్రిబాయి పూలే జయంతిని వివిధ సంఘాలు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సావిత్రిబాయి పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పలువురు అధికారులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్త్రీల విద్య, అభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిందని పలువురు వక్తలు అన్నారు. పలు చోట్ల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు



మెడికల్ కళాశాలలో ప్రిన్సిపల్ శివప్రసాద్



బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో..



వాగ్దేవి కళాశాలలో..



సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



బీసీటీయూ ఆధ్వర్యంలో..



ట్రస్మా ఆధ్వర్యంలో..



పీఆర్టీయూ ఆధ్వర్యంలో..



దీక్షా శిబిరంలో నివాళి అర్పిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు



మోపాల్ మండలం కంజర్ జెడ్పీహెచ్ఎస్‌లో..



కులాస్‌పూర్ జెడ్పీ హెచ్ఎస్‌లో..



సిరికొండ మండలం గడ్కోల్‌లో..



ధర్పల్లి లిటిల్ హార్ట్స్ పాఠశాలలో..



ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో..



శంకర్ భవన్ పాఠశాలలో..



ఎస్ఎస్ఆర్ కళాశాలలో..



టీడీపీ కార్యాలయంలో..



జక్రాన్‌పల్లిలో ..



జిల్లా కేంద్రంలోని బాలికల కళాశాలలో..

రవీంద్రభారతిలో జిల్లా మహిళలకు అవార్డులు



నిజామాబాద్ నాగారం: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం, బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురికి సావిత్రిబాయి పూలే అవార్డులను అందజేశారు. జిల్లా కేంద్రానికి చెందిన కరిపె విజయలక్ష్మి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మను మంజరి, ఉపాధ్యాయురాలు భార్గవికి అవార్డులను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో బాలాచారి, చంద్రశేఖర్, కరిపె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఇంటర్ అధికారి రవికుమార్

నిజామాబాద్ అర్బన్: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను డీఈవో అశోక్ తన చాంబర్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామచందర్ గైక్వాడ్, ఎ భూషణ్, సీతయ్య, మోతె సాయన్న, నాంది సుశీల్ కుమార్, మద్దెల సాయిలు, శివానంద్, గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం క్యాలెండర్‌ను జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నర్సయ్య, నారాయణ, జఫర్, ప్రసాద్, సురేశ్ బాబు, ప్రసన్నలత, చిన్నయ్య, చంద్ర విఠల్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

రుణమాఫీ చేయాలి



జక్రాన్‌పల్లి: రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతుల డిమాండ్ల సాధనకు ఈ నెల 9న నిర్వహించే చలో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల గంగాధర్, సాయిలు, టి గంగాధర్, మనోహర్, ఉప్పలపల్లి గంగాధర్, రాజారాం, మోహన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన నిత్యశ్రీ



నిత్యశ్రీ

జక్రాన్‌పల్లి: మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి ఇంగ్లిష్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో తొర్లికొండ హైస్కూల్ విద్యార్థిని నిత్యశ్రీ ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచింది. హర్ష ద్వితీయ స్థానం, సికింద్రాపూర్ హై స్కూల్ విద్యార్థిని స్వాతి తృతీయ స్థానం సాధించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం లింగన్న, గోపి, కాశాగౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

సిరికొండ: రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పి రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని గడ్కోల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలన్నారు. దామోదర్, రమేశ్, కిశోర్, అనీస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

నిజామాబాద్ సిటీ: సమగ్ర సర్వ శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడగు భాస్కర్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని దీక్షా శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్ గౌడ్, నూర్జహాన్, సన్నేసాబ్, జంగం గంగాధర్ పాల్గొన్నారు.

ఒంటికాలితో కార్మికుల నిరసన



నిజామాబాద్ సిటీ: జిల్లాలోని సివిల్ సప్లై కార్పొరేషన్ కార్మికుల సమ్మె 3వ రోజు కొనసాగింది. శుక్రవారం జరిగిన నిరసన శిబిరంలో నాయకులు, హమాలీలు ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. నాయకులు ఓమయ్య, సుధాకర్, గంగాకిషన్, ఇన్సాఫ్, ఫిరోజ్‌అలీ, దేవేందర్, పార్థసారథి, అంజలి, రాజమల్లు, రాజేందర్, కిరణ్ కుమార్, ప్రవీణ్ కైసర్, నాగరాజ్, జావీద్, రాజు, వాజిద్ చంద్రమ్మ పాల్గొన్నారు.

ఏబీవీపీ నాయకుల ధర్నా



నిజామాబాద్‌అర్బన్: గురుకులాల్లో సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ నాయకులు శుక్రవారం మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన మధ్యతరగతి విద్యార్థులు గురుకుల పాఠశాలలో చదువుతున్న 51 మంది విద్యార్థులు కలుషితమైన ఆహారం తిని, యాజమాన్యాల వేధింపుల వల్ల చనిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో దర్శనం ప్రవీణ్, సంజయ్, కునాల్, దుర్గా దాస్, మహేశ్, సూర్య, వంజరి బాలకృష్ణ, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

తానా నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ నాగారం: తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్(తానా) జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం స్థానిక ఐఎంఏ హాల్‌లో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి అజ్జ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా తిరుపతిరావు, ఉపాధ్యక్షులుగా టి అనిల్‌కుమార్, భాను, ప్రధాన కార్యదర్శిగా కప్పల రాజేశ్, సహాయ కార్యదర్శులుగా రవి కుమార్, శ్రీనివాస్, రాకేశ్, కోశాధికారిగా వేణుగోపాల్, సూర్యారావు, కార్యవర్గ సభ్యులుగా గోవింద్ రావు, కార్తీక్, రనవీర్, ప్రసాద్ రావు, జక్క రవి, నవీన్ మాలు ఎన్నికయ్యారు. వీరికి ఐఎంఏ జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు ఏలేటి రవీంద్రరెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో శివప్రసాద్, మన్‌మోహన్ కల్యాణ్‌పాడ్, దామోదర్‌రావు, విక్రంరెడ్డి, డీఎల్ఎన్ స్వామి, శివరాజ్, జీవన్‌రావు, వినోద్ కుమార్ గుప్తా, జీవన్ రావు, అనుమల్ల సత్యనారాయణ, కౌలయ్య, నవరతన్ సింగ్, సుభాష్, ఆకుల విశాల్, ఈ హరీశ్ స్వామి, రాజేందర్ సూరినీడు, వైద్యులు పాల్గొన్నారు.

20 నుంచి పీజీ సెమిస్టర్ పరీక్షలు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ, ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ పీజీ పరీక్షలు ఈ నెల 20 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్లు కంట్రోలర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ 1, 3వ సెమిస్టర్ రెగ్యులర్, థియరీ, ప్రాక్టికల్ పరీక్షలు, ఇంటిగ్రేటెడ్ పీజీ ఐఎంబీఏ 7, 9వ సెమిస్టర్ పరీక్షలకు ఈ షెడ్యూల్ వర్తిస్తుందని కంట్రోలర్ తెలిపారు. పూర్తి వివరాలకు తెలంగాణ యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆమె సూచించారు.

కార్మికుల వేతనాలు పెంచాలి



నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్‌లో వాటర్‌సెక్షన్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.19,500 ఇవ్వాలని వెంకట్ కోరారు. శుక్రవారం లేబర్ కమిషనర్, మున్సిపల్ వాటర్ వర్క్స్ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు ఎ హరీశ్, ఆర్ మురళి, వసంత్, గోపాల్, శ్రీశైలం, మేకల రాజేందర్, రాజేశ్వర్, సురేశ్, సంతోష్ పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి

సిరికొండ: మండలంలోని జంగిలోడి తండాలో యాభై కుటుంబాలకు చెందిన నివాస గృహాల భూమిని అక్రమంగా చేసిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. యాభై కుటుంబాలకు చెందిన భూమిని 22 మందిపై బుక్య గంగాధర్, బుక్య సురేందర్ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై తహసీల్దార్‌కు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తండావాసులు విఠల్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



సిరికొండ: మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని హైదరాబాద్‌లో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, మోజీరాం, నాని, రవి, జీవన్ తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,000	వెండి(కిలో)	92,500
22 క్యారెట్స్	73,815		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	40	60
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మాక్స్(తెలుగు)-10.25,1.20, 10.30 మార్కో(తెలుగు)-4.15 పుష్ప-2(తెలుగు)-7.00
స్క్రీన్-2	ముఫాసా(తెలుగు)3డీ-1.20 పుష్ప-2(తెలుగు)-3.50 మార్కో(తెలుగు)-7.45,10.35
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-10.50, 5.05,7.30 పుష్ప-2(తెలుగు)-1.10, 9.55

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.20,2.45 మార్కో(తెలుగు)-7.10 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-11.00,1.50, 4.40,7.30 పుష్ప-2 (హిందీ)- 10.20
స్క్రీన్-3	మార్కో(తెలుగు)- 11.05 పుష్ప-2(హిందీ)-2.10 పుష్ప-2(తెలుగు)-6.15 బేబీజాన్(హిందీ)-10.40
స్క్రీన్ -4	క్రావెన్ ది హంటర్(తెలుగు)- 11.00,7.55 క్రావెన్ ది హంటర్(ఇంగ్లీష్)-5.00 మార్కో(తెలుగు)-1.55, 10.50
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15, 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	ముఫాసా(2డీ తెలుగు)
నటరాజ్	మ్యాక్స్(తెలుగు)-2.00,9.00 క్రావెన్ ది హంటర్- 11.00,6.00
విజయ్	పుష్ప-2 (తెలుగు)